



అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో ప్రజలు అందించే అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్‌ఒ లవన్న, జెడ్‌పి డిప్యూటీ సిఇఒ చిరంజీవి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

రాష్ట్ర ప్రభుత్వం పింఛను పండుగలా పంపిణీ చేసింది. ఉదయం 6 గంటలకే మంత్రులు, ఎంపి, ఎంఎల్ఏలు, కలెక్టర్‌తోపాటు 8వేల మంది సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు తమ వద్దకే వచ్చి పంపిణీ చేయడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 3,13,757 మంది పింఛన్‌దారులకు సోమవారం రాత్రి 8 గంటలకు 96 శాతం పూర్తి చేశారు. వలంటీర్ల వ్యవస్థ లేకుండానే అధికారులు దీనిని దిగ్విజయంగా చేయడంపట్ల ప్రభుత్వం అభినందనలు తెలిపింది. 2.58,691 మందికి పెరిగిన వెయ్యి రూపాయలు మూడు నెలల అరియర్స్ అందజేశారు. 55 వేల మందికి కేవలం పెరిగిన పింఛన్ మాత్రమే అందజేశారు. ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు సర్వర్లు మొరాయించాయి. మొత్తానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన వారికి నేడు ఇస్తామని డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు.

'పండుగలా.. పింఛనొచ్చింది'..!

- ◆సిఎం చంద్రబాబుకు పాలాభిషేకం
- ◆3 లక్షల మందికి రూ.205 కోట్లు పంపిణీ
- ◆ఉదయం 6 గంటలకే ఇంటికి సిబ్బంది
- ◆2.58 లక్షల మందికి అరియర్స్
- ◆ఒకే రోజు 96 శాతం అందజేత
- ◆3 గంటలు సర్వర్లు మొరాయింపు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి పింఛన్ విజయవంతమైంది. వలంటీర్లు ఉండేవే జరుగుతుండగే ప్రచారానికి తెరతీస్తున్నా ప్రభుత్వోద్యోగులు దీనిని పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తితంగా 3,13,757 పింఛన్లు ఉన్నాయి. సోమవారం రాత్రి 8 గంటలకు 3 లక్షల పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తం రూ.214 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. అందులో రూ.205 కోట్లు అందజేశారు. మొత్తం 28 రకాల పింఛన్లను ప్రభుత్వం అందజేస్తుంది. ఎన్నికల హామీల్లో భాగంగా ఒక్కో పింఛన్‌దారునికి రూ.1000, రూ.3వేలు, రూ.5వేలు, రూ.10వేలు పెంచారు. అధికారంలోకి రాగానే పెరిగిన అరియర్స్ అందజేస్తామని సిఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. అందులో భాగంగానే తొలి ప్రాధాన్యత దీనికి ఇచ్చారు. 11 రకాల పింఛను దారులకు వెయ్యి రూపాయలు పెంచారు. ప్రస్తుతం ఇస్తున్న రూ. 3 వేలు, పెరిగిన వెయ్యి మొత్తం రూ.4 వేలతో కలిపి అరియర్స్ మూడువేలతో రూ.7వేలు పంపిణీ చేశారు. జిల్లాలో 2,58,691 మందికి ప్రతినెలా వెయ్యి రూపాయలు పింఛన్ పెరిగింది. వెయ్యి రూపాయల కన్నా ఎక్కువ పెరిగిన పింఛన్ దారులకు కేవలం పెరిగింది మాత్రమే అందజేశారు.ఉదయం 6 గంటలకే ప్రారంభమైన పింఛన్ పంపిణీలో ఉదయం 9.30 గంటలకు సర్వర్లు మొరాయించాయి. మధ్యాహ్నం 12.30 గంటల వరకు అందుబాటులోకి రాలేదు. జిల్లా వ్యాప్తంగా 6,500 మంది సచివాలయ ఉద్యోగులు, 1,500 మంది జూనియర్, రికార్డు అసిస్టెంట్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా దిగ్విజయంగా పింఛన్ పంపిణీ చేశారు. 14 వేల మంది వరకు ఇవాళ్టి ఉండని మంగళవారం ఉదయమే అందిస్తామని డిఆర్‌డిఏ పీడీ సాంబశివారెడ్డి తెలిపారు.



నెల్లూరులో ఒక వృద్ధురాలుకు పింఛన్ అందజేస్తున్న మంత్రి పి. నారాయణ

పండుగలా పింఛన్ల పంపిణీ..!

రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ పండుగలా చేసింది. మంత్రులు, ఎంపి, ఎంఎల్‌ఏలతోపాటు, జిల్లా అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నేతలు ఇంటింటికి తిరిగి చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం అందజేశారని లబ్ధిదారులు తెలిపారు. ఉదయం 5.45 నిమిషాలకు మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ నగరంలోని యనమలదిన్నె, జెండావీధి, కపాడిపాలెం, వెంకటేశ్వరపురంలో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉదయం నుంచే ఆత్మకూరు, సంగం, ఎఎస్‌పేట, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో పాల్గొన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు, కలెక్టర్ హరినారాయణ్ వడుగుపాడు, మన్సూర్‌నగర్, దేవరపాలెం, కనుపూరు ప్రాంతాల్లో పర్యటించి పింఛన్ పంపిణీని పర్యవేక్షించారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సిఎం చంద్రబాబు పాలాభిషేకం చేశారు. కోవూరులో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలిలో కావ్య కృష్ణారెడ్డి, కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరిలో కాకర్ల సురేష్‌లతోపాటు ఆపార్టీ నేతలు పాల్గొన్నారు. పలుచోట్ల సిఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.



ఆత్మకూరులో వృద్ధురాలికి పింఛన్ ఇస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

డయోరియా నివారణకు చర్యలు

నెల్లూరు : వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో డయోరియా ప్రబలకుండా అన్ని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డయోరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన పోస్టర్లను వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవి ష్కరించారు. జిల్లా వైద్యాధి కారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జూలై 1 నుంచి ఆగస్టు 31వ వరకు జిల్లాలో డయోరియా నిర్మూలన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జెసి సేథు మాధవన్, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఉన్నారు.

పింఛన్ల పంపిణీ పర్యవేక్షణ

నెల్లూరు : ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ఎం హరి నారాయణన్ పర్యవేక్షించారు. కోవూరు నియోజవర్గ పరిధిలోని పడుగుపాడు, నెల్లూరు నగరం లోని మన్సూర్ నగర్, రూరల్ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పర్యవేక్షించారు. జెడ్‌పి సిఇఒ కన్నమనాయుడు, ఎంపిడిఒ రాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



ఐద్వా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 30వ డివిజన్, వైఎస్‌ఆర్ నగర్ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య (ఐద్వా)జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఐద్వా స్థానిక కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీకి అధ్యక్ష కార్యదర్శులుగా లక్ష్మి , రత్నమ్మ ను ఎన్నుకోవడం జరిగింది. శాఖా కార్యదర్శి కండె కోటేశ్వర రావు, శాఖ సభ్యులు సుధాకర్ దయాకర్, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్‌తో సౌర వెలుగులు

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్య ఘర్ తో సౌర వెలుగులకు శ్రీకారం చుట్టువచ్చని ఈ పథకాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ వి .విజయన్ పేర్కొన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సౌర విద్యుత్ వాడకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజీలి పథకానికి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మంచి స్పందన లభిస్తుందన్నారు.

ప్రభుత్వ వైద్యురాలు అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నెల్లూరు : చేజర్ల మండలంలోని చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఎన్.జ్యోతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతురాలికి వివాహ మైంది. ఆమె భర్త డాక్టరు రవిబాబు జిజిహెచ్‌లో ఆర్థో విభాగంలో పనిచేస్తున్నారు. మృతురాలికి మూడేళ్ల పాప ఉంది. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు వసుంధర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. సోమవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో జరుగు తున్న కేన్సర్ వ్యాధిపై అవగాహన, శిక్షణ కార్యక్రమానికి ఆ వైద్యురాలు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజనం తర్వాత ఆ వైద్యురాలికి ఫోన్ రావడంతో మాట్లాడుతూ వైద్యకళాశాల నాలుగో అంతస్తుకు వెళ్లినట్లు చూసిన వారు తనకు చెప్పారన్నారు. కింద పడిపోయిన వైద్యురాలికి సిపిఆర్ చేసి అత్యవసర విభాగానికి తరలించామన్నారు. చికిత్సలు అందజేస్తున్న సమయంలో ఆమె మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారన్నారు. ఫోన్‌లో మాట్లాడిన వారు ఎవరు.. ఏమి మాట్లాడారు.. అన్నది తమకు తెలియదని, పోలీసు విచారణలో తెలియాల్సి ఉందన్నారు. డాక్టర్స్ డే రోజు ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం దారుణమన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న దర్గామిట్ట పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యురాలు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రాథమిక విచారణలో భాగంగా మృతురాలి భర్త డాక్టరు రవీంద్రబాబును పోలీసులు విచారణ చేస్తున్నారు. వైద్యురాలి మృత దేహాన్ని మార్చురీకి తరలించారు. నేడు పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.



ఎన్ జ్యోతి, (ఫైల్)

కంటైనర్ టెర్మినల్ సేవలు పునరుద్ధరించాలి

సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

పక్క రాష్ట్రానికి తరలించిన కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్ సేవలను తిరిగి మళ్లీ జిల్లాలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం నెల్లూరు నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సిఐటియు జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ అనేది ఒక ప్రధాన విభాగమన్నారు. ఆ విభాగం సుమారు 15 వేల మందికి ఉద్యోగం, ఉపాధి కల్పిస్తుందన్నారు. అటువంటి విభాగాన్ని ప్రభుత్వ నియమ నిబంధనలకు, పర్యావరణ పరిరక్షణ శాఖతో 2008 తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా మరో రాష్ట్రానికి తరలించడం దుర్మార్గమన్నారు. అదాని యాజమాన్యం పోర్టును నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహించే క్రమంలో తనకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇక్కడ నుంచి మరో రాష్ట్రానికి తరలిపోయిన కంటైనర్ టెర్మినల్ తిరిగి తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోర్టును సందర్శించారన్నారు. ఆ సమయంలో పోర్టు కార్మికులను, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానానికి కట్టుబడి కృష్ణపట్నం పోర్టుకు కంటైనర్ టెర్మినల్‌ను తిరిగి తీసుకొచ్చేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తామని, అవసరమైతే అదాని కాళ్లు పట్టుకొని వేడుకుంటానని చెప్పడం సరికాదన్నారు. నిజానికి అదాని పోర్టులో కంటైనర్ టెర్మినల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వానికి నమ్మబలికి అనుమతులు పొందారన్నారు. అనుమతులు వచ్చిన తరువాత వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆదాని పోర్టు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను తిరిగి పునరుద్ధరించాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. లేని పక్షంలో తాము పెద్దఎత్తున భవిష్యత్తులో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.సిఐటియు జిల్లా అధ్యక్షుడు టి.వి.వి. ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు రాజు, భవన నిర్మాణకార్మికసంఘం నాయకులు అల్లాడి గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజారోగ్య వేదిక జిల్లా కమిటీ, జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు, పిపిసి సూపరింటెండెంట్ డాక్టరు బి.రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. డాక్టర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు పిపిసి వైద్యులు ఎం.వి.రమణయ్య హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి ఒక ఉన్నతమైన దన్నారు. వైద్యరంగంలో అవలంభిస్తున్న సరికొత్త వైద్య విధానాల గురించి , శస్త్రచికిత్సల లో అవలంభిస్తున్న ఆధునిక వైద్య పద్ధతుల గురించి వివరించారు. నగరంలోని రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టరు బి.లక్ష్మి, ప్రభుత్వ వైద్యరంగంలో సేవలందిస్తున్న అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎస్‌కె.ఖాదర్‌వలి, జిల్లా ప్రధాన వైద్యశాల చిన్నపిల్లల విభాగం డిఈఐసి ఇన్‌ఛార్జి డాక్టరు ఎం.వి.సురేష్‌బాబు, కావలి ప్రాంతానికి చెందిన రిటైర్డు డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడులను ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం, ఎపి ఆరోగ్య హక్కు చట్టం 2024పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజారోగ్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు, కోశాధికారి ఎం. సూర్యప్రకాష్‌రావులు పాల్గొన్నారు



వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి - కందుకూరు : పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ డాక్టర్స్‌డే సందర్భంగా కోవూరు రోడ్డు లోని హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునను, పార్క్ రోడ్డులోని న్యూ లైఫ్ హాస్పిటల్స్ డాక్టర్ కోటపాటి అనిల్ కుమార్‌ను సన్మానించి మొక్కలు అందజేశారు. పేషెంట్లకు, స్టాఫ్ కు బిస్కెట్లు పంపిణీ చేశారు. సన్మానం చేసినందుకు డాక్టర్స్ కూడా ఎంతో సంతోషించి ఇలాంటి సేవలు చేస్తున్నందుకు క్లబ్ సభ్యులని ఎంతో మెచ్చు కున్నారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ క్రిష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,డిస్ట్రిక్ట్ ఇంచార్జి గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం, ఎన్ సుబ్బారావు ఉన్నారు.

స్వాతంత్ర సమరయోధులు

విగ్రహాలను ఏర్పాటు చేయండి

నెల్లూరు : నగరంలోని ఆజాద్ సెంటర్లో దాదాపు 2008 నుండి స్వాతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, ఆశ్వఖుల్ల ఖాన్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ కార్పోరేషన్ కమీషనర్ వికాస్‌మర్మత్‌కు వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు పురస్కారాలు

నెల్లూరు : నగరంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదోవ తరగతి చదివి 500లకు పైగా మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు తొగరుచీటి అనంతాచారి స్మారక ప్రతిభా పురస్కారాలు వారి శ్రీమతి వైవి నాగరావమ్మ అందించనున్నారు. ఈ పురస్కారాలకు అర్హత కలిగిన విద్యార్థులకు సోమవారం విద్యార్థులకు ప్రతి ఒక్కరికీ 2000 రూపాయలు వంతెన ప్రతిభా పురస్కారాలు ఒక మెమో అంటూ విద్యార్థులకు అందజేశారు. డాక్టర్ మాదాల వెంకటేశ్వర్లు మట్లాడారు.

'ప్రకాశం'లో మౌలిక వసతులు భేష్..

ప్రజాశక్తి -కందుకూరు : మౌలిక వసతుల కల్పనలో అగ్రగామిగా ఉండాలన్న లక్ష్యంతో తాము కాలేజీని నిర్వహిస్తూ విద్యార్థులు,తల్లిదండ్రుల మన్న నలు పొంద ఎతున్నామని ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం తొలి సంవత్సరం డిప్లమో తరగతులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రమశిక్షణ జీవంగా గత 20 సంవత్సరాల నుండి కాలేజీ నిర్వహించి సత్ఫలితాలను సాధించడం తమకు సగర్వంగా ఉందన్నారు. కోర్సు సర్టిఫికెట్ ఒక చేత, ఉద్యోగ పత్రం మరో చేత తమ లక్ష్యమని రామయ్య స్పష్టం చేశారు. ఇంజనీరింగ్‌లో ఈ లక్ష్యం పరిపూర్ణంగా కొన సాగుతుందన్నారు. క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించే ప్రతి డిప్లమో విద్యార్థికి ప్రకాశం ఉద్యోగ భరోసా లేదా ఉన్నత విద్యకు హామీ ఇస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ మాట్లాడుతూ యాజమాన్యం ఎల్లవేళలా విద్యార్థుల ప్రవర్తన, యోగక్షేమాలు పరిశీలిస్తూ ఉంటుందన్నారు. కోటి విద్యలు కూటికే అన్న సామెతను ఉద్యోగానికే అని మార్చిన ఘనత ప్రకాశం కే దక్కిందన్నారు. ఫస్ట్ ఇయర్ డిప్లమో విద్యార్థుల ఇన్ చార్జీ సులోచన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటుగా సాంకేతిక విద్య నేర్చుకోవడంతోపాటు ఉపాధి అవకాశాలు పుష్కలంగా పాలిటెక్నిక్ లో ఉంటాయని పేర్కొన్నారు. డిప్లమో అన్ని కోర్సుల ఇన్ చార్జి గురు శేషు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రవర్తనను, నడవడికను పరిశీలించే కార్యక్రమం ప్రకాశంలో ఉంటుం దన్నారు. హాస్టల్ విద్యార్థులకు స్టడీ అవర్ నిత్య కత్యమన్నారు. తొలుత ఆఫీసులో పూజా కార్యక్రమాన్ని డి కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

శ్రీనివాసులరెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపిఎస్‌ఆర్‌టిసిలో కండెక్టర్‌గా 34 ఏళ్ల ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన సానా శ్రీనివాసులురెడ్డి మృదు స్వభావి అని ఆర్‌టిసి అధికారులు, తోటి ఉద్యోగులు పేర్కొన్నారు. శనివారం ఆర్‌టిసి ఆవరణంలోని కండక్టర్ సానా శ్రీనివాసులు రెడ్డి ఉద్యోగ విరమణ ను పురస్కరించుకొని సన్మాన సభా కార్యక్రమం నిర్వహించారు. సన్మాన సభ ప్రారంబోత్సవానికి ముందు సభా వేదిక వద్దకు తోటి ఉద్యోగులు సానా శ్రీనివాసులు రెడ్డి దంపతులపై పూల వర్షం కురిపించారు. ఈ సన్మాన సభా కార్యక్రమానికి డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షులు ఖయ్యూం అధ్యక్షతన నిర్వహించగా, ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా 2 డిపో మేనేజర్ శివకాశి యాదవ్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు జిలాని బాషా హాజరైయ్యారు. ఆర్‌టిసి 2 డిపో మేనేజర్ శివకాశి యాదవ్ మాట్లాడుతూ 34 ఏళ్ల కండెక్టర్‌గా విధులు నిర్వహి స్తూ సంస్థ అభివృద్ధికి ఎంతో దోహద పడ్డారన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర గౌరవా ధ్యక్షులు జిలాని బాషా మాట్లాడుతూ కం డక్టర్‌గా విధులు నిర్వహిస్తూ తోటి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎస్‌డబ్ల్యుఎఫ్‌లో ఎంతో అంకిత భావంతో పని చేశారన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణారావు, జోనల్ కార్యదర్శి ఖాజావల్లి, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి కృష్ణయ్య, డిపో కార్యదర్శి చంద్రా,అధ్యక్షులు ఖయ్యూం, మహిళా ఉద్యోగులు భారతి, ఆయిషా, ఉద్యోగ విరమణ చేస్తున్న సానా శ్రీనివాసులు రెడ్డి కుమారుడు భాస్కర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో శ్రీనివాసులురెడ్డి దంపతులు

విలువలతో కూడిన విద్యకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విలువలతో కూడిన విద్యాభివృద్ధికి అదాని ఫౌండేషన్ కృషి చేస్తోందని అదాని కృష్ణపట్నం పోర్ట్ కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి. వేణుగోపాల్ పేర్కొన్నారు. కృష్ణపట్నం పంచాయతీ అర్యాట పాలెంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అదాని ఫౌండేషన్, అదాని కృష్ణపట్నం పోర్టు, సహకారంతో సోమ వారం ప్లే క్లాస్, ఎల్ కేజి, యుకేజి ఇంగ్లీష్ మీడియం తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం గా వేణుగోపాల్ మాట్లాడారు. అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పు స్తకాలను విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అదాని ఫౌండేష న్ హెడ్ రాజేష్ రంజన్ విద్య ప్రాము ఖ్యతను వివరించారు. పోర్ట్ ప్రతినిధులు కె.ముత్యంజయ్ రా మ్, డాక్టర్ రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, మొలకయ్య, పోలయ్య ఉన్నారు.



లింగసముద్రం ఎంపిడిఒగా కట్టా శ్రీనివాసులు

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం మండల ప్రజా పరిషత్ అధికారిగా కట్టా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపిడిఒ కార్యాల యంలో సూపరిండెంట్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు అదే కార్యాల యానికి ఎంపిడిఒగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని 90 శాతం పైన విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మిగిలి ఉన్న లబ్ధిదారులకు మంగళవారం ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటం జరుగు తుందన్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.



శ్రీనివాసులు, ఎంపిడిఒ



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

పింఛన్‌దారుల్లో ఆనందం..

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని కోటకట్ట వీధిలో పెరిగిన సామాజిక పింఛన్లను సోమవారం ఉదయం ఇంటింటికి తిరిగి ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు చెప్పిన మాట ప్రకారం పెంచిన సామాజిక పింఛన్లను లబ్ధిదారుల ముంగిట అందించినట్లు తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు ధామా మల్లేశ్వరరావు, గుర్రం మాల్యాద్రి, వడ్లమూడి సురేష్, పిడికిటి వెంకటేశ్వర్లు ,నార్నె రోశయ్య, ముచ్చు శ్రీను ,మేడ మల్లికార్జున, బెజవాడ ప్రసాద్ ,ముచ్చు వేణు, పులి నాగరాజు ,షేక్ మున్న, చిలకపాటి మధు, యర్రా ముసలయ్య ,ముప్పవరపు వేణు, రావూరి రామకోటయ్య ,షేక్ సలాం, ఫిరోజ్ బాషా, మున్సిపల్ కమిషనర్ కష్ణారెడ్డి ,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఉలవపాడు: మండలంలో పింఛన్ల పంపిణీ అట్టహాసంగా జరిగింది. ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావు ఉలవపాడు లోని వరిగే చేను సంఘం గిరిజన సంఘంలో ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నాగేశ్వరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం పెంచిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు రూ.4000 లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎంపిడిఒ విజయ, తహశీల్దార్ ఎవిపి చంద్రారెడ్డి, పంచాయతీ సర్పంచి మానికల నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి బి.విజయమ్మ ,వి.ఆర్.ఓ పేరయ్య, ఎస్ఐ బాజిరెడ్డి పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు ఎస్సీ కాలనీలో ఎంఎల్‌ఏ ఇంటూరు నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు వికలాంగులకు 6000 సామాజిక పింఛను నగదును పంపిణీ చేశారు.ఎంఎల్‌శ్రీ స్థానిక మండల పరిషత్ కార్యాల యానికి చేరుకోగా ఎంపిడిఒ వై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. టిడిపి మండల అధ్యక్షులు జేనిగిర్ల నాగరాజు మేకపోతుల రాఘవయ్య పువ్వాడి వేణుగోపాల్ చెన్నారెడ్డి మహేష్ ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలో సోమవారం కూటమి ప్రభుత్వం చేపట్టిన పెన్షన్ల కార్యక్రమంతో పండుగ వా తావరణం నెలకొంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా నెలకు 4 వేల పెన్షన్ గత 3 నెలల 3 వేలు కలిపి ఒకేసారి రూ.7 వేలు పంపిణీ చేస్తుండ డంతో లబ్ధిదారులు సంబరపడుతున్నారు. ఈ మేరకు వరకవిపూడిలో టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, కోవెరపాలెంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గంగపట్నం సుధీర్ బాబు, ఇ స్కపా లెం పంచాయతీలో సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్,, పాపిరె డ్డిపాలెంలో సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య, కోడూరు చంద్రారెడ్డి, మే నాటి శీన య్య, తిరవళ్లూరు రామ సుబ్బయ్య, వరిగొండలో కోడూ రు శ్రీ నివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), క ర్సూరపు శ్రీని వాసులు రెడ్డి, నరుకూ రులో కొణతం రఘుబాబుల ప ర్య వేక్షణలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మల్లిఖార్జు నపురంలో తాళ్లూరు వెం కట రమణ, జీవరత్నం, రామ్మోహన్ నాయుడు, మండలంలోని 22 గ్రామ పంచా యతీలలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో సచి వాలయాల ఉద్యోగులు పెన్షన్లు పంపిణీ చేశారు.



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి - లింగసముద్రం : టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో అట్టహాసంగా ప్రారంభించారు. పెరిగిన పింఛన్ 4000 తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రూ. 3000 కలిపి మొత్తం రూ. 7000 పెన్షన్ దారులకు అందజేశారు. సోమవారం ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొగిలిచర్ల గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు పెన్షన్ అందజేశారు. అన్ని గ్రామాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొలినేని నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య, పూరిమిట్ల గురునాథం,పెద్దపవని టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి, టిడిపి నాయకులు అత్తింటి రంగయ్య, కూరపాటి శ్రీనివాసులు,నీలం బ్రహ్మారెడ్డి, రాజారపు మాలకొండయ్య, ఉట్లపల్లి పెద్ద మాధవ, అర్ధాకుల చిన్న సత్యం, గనకనపల్లి బాల నారాయణ, కూరపాటి విజయ భాస్కర్,కిలారి రమణయ్య,కిలారి రామారావు, వారి ఆయా గ్రామాల్లో పెన్షన్లు అందజేశారు.



లింగసముద్రంలో..

వలేటివారిపాలెం : మండలంలో అన్ని గ్రామాలలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక పండుగలా జరిగిందనిమండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన రూ. 7000 పింఛన్ సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, టిడిపి నాయకులు వేకువజామనే లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు. టిడిపి నాయకులు కాకుమాని హర్ష కాకుమని ఆంజనేయులు నరసింహం గుప్తా మహేశ్వర రావు సంజీవ సర్పంచ్ సాదు శ్రీలత చెరుపల్లి మాల్యాద్రి కామినేని అశోక్ కామినేని వీరయ్య ఆవుల నరేష్ మంచాల మల్లికార్జున చెంచు శ్రీనివాసులు లక్ష్మీనారాయణ బక్కమంతులు మాల్యాద్రి మాదాల చిరంజీవి సోమినేని నరసింహం పొడపాటి నరసింహం గురిజాల బెంజిమెన్ పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పెన్షన్లను నేటి నుంచి ప్రారంభించి, ఇంటి దగ్గరకే అందించాలన్న నిర్ణయం సంతోషకరమని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి భవిష్యత్తు ప్రభుత్వాలకు మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గతంలో జగన్మోహన్ రెడ్డి అనుసరించిన విధానాన్ని కొనసాగిస్తూ, ఇంటి దగ్గరకే పెన్షన్ అందించాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లినా, కొన్ని ప్రాంతాల్లో వివిధ కారణాలతో పేదవాని ఇంటికి ఈ రోజు చేర్చలేకపోయినా, సమస్యలను అధిగమించి, భవిష్యత్తులో ప్రతి నెలా 1వ తేదీకల్లా లబ్ధిదారుల ఇళ్లకే పెన్షన్ చేర్చగలరని ఆశిస్తున్నానన్నారు. వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పెన్షన్ అందించే ప్రక్రియ కొనసాగింపులో భాగంగా, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రజా ప్రతినిధులు ఇళ్లకు వెళ్లి పెంచిన పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించడం జగనన్న అనుసరించిన విధానంలో భాగమేనన్నారు. పింఛన్ తీసుకుంటున్న అందరికీ అభినందనలు తెలిపారు.

కౌలురైతులకు గుర్తింపు కార్డులివ్వాలని వినతి



ప్రజాశక్తి-నెల్లూరు : కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలని ఆ సంఘం జిల్లా నాయకులు కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వమే నేరుగా కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన విధానాన్ని రద్దుచేసి 2011 కౌలుదారి విధానాన్ని ప్రవేశపెట్టాలని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు తమ్మినేని గోపాల్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మంత్రి సత్యకుమార్‌ను కలిసిన 'కంచి'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఆత్మకూరు నియోజకవర్గ కంచి పరమేశ్వర్ రెడ్డి హైదరాబాదులో కలుసుకుని వారిని అభినందించారు. వారిని స్వయంగా కలుసుకుని వారి పాత పరిచయాలు, స్నేహ సంబంధాలతో వారికి అభినందనలు తెలియజేసినప్పుడు పరమేశ్వర్ రెడ్డి ఆత్మకూరులో ఉన్నటువంటి అనేక సౌకర్యాల ముఖ్యంగా నెల్లూరు జిల్లా, ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వారు చేస్తున్న నిత్య అన్నదానం గురించి ముందుగానే తెలుసుకున్న విషయాన్ని మంత్రి స్వయంగా కంచి పరమేశ్వర్ రెడ్డికి తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గానికి ఒక మంచి సీనియర్ నాయకుడు అనుభవం ఉన్న రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉండటం అదృష్టమని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని సత్యకుమార్‌యాదవ్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఆహారపొట్లాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణ నివాసి, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన కె.శ్రీనివాసరావు - యశస్ లలిత దంపతుల కుమారుడు జై సాయిరాం భావన్ జ్ఞాపకార్థం సోమవారం బుడంగుంట గిరిజన ప్రాంతంలోని పేదలకు చికెన్ బిర్యానీ, అరటిపండ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ దాతల సేవ హర్షించదగ్గ విషయమన్నారు.

ఆగస్టు 15 నుంచి మెడికల్ క్యాంపు



ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి నియోజక వర్గంలో ప్రతి మండలంలో ఆగస్టు 15 నుండి తన సొంత నిధులతో మెడికల్ క్యాంపును నిర్వహిస్తానని టిడిపి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి పింఛన్ పంపిణీ కార్యక్రమం బోగోలు మండలంలోని గిరిజన కాలని, బోగోలు మండలం బేతసాపేట గ్రామంలో పాల్గొని వృద్ధులకు వికలాంగులకు రూ.7వేల పింఛన్లను అందజేశారు. మండల అధ్యక్షుడు మలిపోతి నాగేశ్వరరావు, మాజీ సోసైటీ డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, ఎల్ సుధీర్ బాబు, భాస్కర్, హర్ష, శ్యామ్, చిలకపాటి వెంకటేశ్వర్లు, రాజేష్, శ్రీధర్, రవి రాజేష్, జనసేన నాయకులు వేణు, బిజెపి నాయకులు భరత్, నూకసాని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

ప్రజాశక్తి-కోవూరు : గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దీని నివారణకు గ్రామీణ వైద్యులు ప్రజా వైద్య సిబ్బందితో కలిసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య తెలిపారు. వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామీణ వైద్యసహాయకులు ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

ఇఇ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కోవూరు : ఎపిఎస్‌పిడిసిఎల్ కోవూరు డివిజన్ ఇఇ గా బాధ్యతలు స్వీకరించిన కె. రమేష్ వారి బాధ్యతలు స్వీకరించారు. ఆయనను శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన ఎడి సతీష్ కుమార్, వారి సిబ్బంది తిరుపతి జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తూ బదిలీపై కోవూరు డివిజన్ ఇఇగా సోమవారం బాధ్యతలు స్వీకరించారని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు డివిజన్ పరిధిలో రాబోవు వర్షాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేటట్లు చూస్తామన్నారు.

కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించండి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాకే తలమానికమైన కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ పోర్టును రాష్ట్రానికి తరలిపోవడం శోచనీయమని, వెంటనే యధావిధిగా సర్వీసులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ సెల్ లో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్వకేట్స్ కే సంజయ్ కుమార్, సుధీర్ వినతి పత్రం అందజేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా 1996లో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శిలాఫలకం వేయగా, 2004లో అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ చేతుల మీదుగా పిపిపి పద్ధతిలో పోర్టును ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సంఘ నాయకులు చిన్న అంజేలు, వెంకయ్య మిత్రపక్షాల నాయకులు సుధాకర్ రెడ్డి, కళ్యాణ్ సుందర్, కాంగ్రెస్ నాయకులు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

వైద్యురాలి ఆత్మహత్య బాధాకరం

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్య శాఖ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు మెడికల్ కాలేజ్ నందు క్యాన్సర్ శిక్షణలో ఉన్న చిత్తలూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి ఆత్మహత్య వైద్య వర్గాలను బాధించింది, తొందరపాటుగా తీసుకునే నిర్ణయాలతో ఒక మంచి డాక్టర్ ను కోల్పోవడం దారుణమన్నారు. వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడటానికి గల పూర్వపరాలు తెలియాల్సి ఉందన్నారు. నేషనల్ డాక్టర్స్ డే రోజే ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం ఆరోగ్య శాఖలో తీరనిలోటు అని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ ఆఫీసులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కొత్తహాల్ సెంటర్ ప్రాంతంలో ఉన్న శ్రీరామ్ ఫైనాన్స్ కార్యాలయంలో సోమవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ విభాగం అధికారి, సిబ్బంది ఫైర్ ఇంజన్లతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. షుమారుగా 4 గంటల పాటు సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదం సంభవించింది మూడవ అంతస్తులో రెండవ అంతస్తులో బ్యాంక్ ఆఫ్ బరోడా విభాగం ఉండటంతో మంటలు కిందకు ఎక్కడ వ్యాపిస్తాయో అన్న భయానికి గురైన బ్యాంకు అధికారులు అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేయడంతో పూరిపేల్చుకున్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ కార్యాలయంలో చోటు చేసుకున్న ఈ అగ్ని ప్రమాదం షార్టు సర్క్యూట్ వల్ల సంభవించిందా.. లేక మరేదైనా కారణాలు ఉన్నాయా అన్న సందేహం పలువురిలో నెలకొన్నది. ఈ ప్రమాదంలో ఫైనాన్స్ కార్యాలయంలోని విలువైన ఫైళ్లు, సామాగ్రీ, కంప్యూటర్స్,కాలిపోయినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి ఈ ఘటనకు అసలు కారణం, ఎంత మేరకు నష్టం వాటిల్లిందో తమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామని తెలిపారు.

'ఐఎంఎ' ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్స్ డే సందర్భంగా కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహించిన రక్తదాన శిబిరం సోమవారం కొనసాగింది. కావలి ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కామంచి సుబ్బారావు ప్రారంభించారు. నిర్వాహకులు రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ జగన్మోహన్ రావు, రాష్ట్ర కో ఆర్డినేటర్ బివిఎస్ కుమార్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు అభినందించారు.

హిందూ దళితులను టిటిడి చైర్మన్‌గా చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : హిందూ దళితులకు టిటిడి చైర్మన్ ఇవ్వాలని కేంద్ర మంత్రి రాందాస్ అతవాలేని ఆరపిఐ అధ్యక్షుడు ఎస్ కె మాబు కోరారు. సోమవారం న్యూఢిల్లీ సెంట్రల్ మినిస్టర్ క్వార్టర్స్ నందు సామాజిక న్యాయ శాఖ మంత్రి రాందాస్ అతావలేని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఏపిలో ఉందని, ఈ నేపథ్యంలో ఈసారి టిటిడి చైర్మన్ పదవి హిందూ దళితులకు కేటాయించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు.

76 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్‌పి కె.ఆరిఫ్ హఫీజ్ పాల్గొని 76 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి ఇచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆన్ లైన్ మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా నష్టపోయుంటే వెంటనే సైబర్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

రావణసేవ అలంకారంలో రామలింగేశ్వరుడు

ప్రజాశక్తి-విడవలూరు : రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రావణ సేవ అలంకారంలో శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరాంశర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ రామకృష్ణ, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ



పింఛన్ అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని 11, 12, 13 వార్డులలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలోని బట్టేపాడు గ్రామంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి పింఛన్లను అందించారు. ఆత్మకూరు పురపాలక పరిధిలో 6వ వార్డులో ఆనం కైవల్యా రెడ్డి చేతుల మీదగా పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి పెరుమాళ్ళపాడు ఆనం గార్డెన్స్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ కన్నమ నాయుడు, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, ఆనం కైవల్యారెడ్డి, మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, జిల్లా మాజీ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరి నాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చల్లా రవికుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐవి రమణారెడ్డి, ఎంపిపి కేత వేణు గోపాల్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కాలం బుజ్జిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గంలో పండగ వాతావరణంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు కాకర్ల సురేష్ పంపిణీ చేశారు. సోమవారం వింజమూరు మండలం గుండెమడుగుల గ్రామంలో జరుగుతున్న పింఛన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం లబ్ధిదారుల గడప వద్దకు వెళ్లి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెన్షన్ రూ.4వేలు పెంచుదామని వాగ్దానం నాటినుండి మూడు నెలలుగా నెలకు రూ.1000 రూ చొప్పున రూ.7వేలు 1న ఇస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడు అన్ని అవ్వాతాతలకు దివ్యాంగులకు ఒక పండుగ రోజుగా గడుపుతున్నారని తెలిపారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలో సోమవారం ఎన్‌టిఆర్ పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, ఆర్‌డిఒ మధులత, మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు, రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షుడు కాటంరెడ్డి నరసింహారెడ్డి, నంది వివేకానంద రెడ్డి, కంచర్ల శ్రీహరి నాయుడు, ఎఎస్‌పేట సర్పంచ్ షేక్ జిలాని భాషా, షేక్ షబ్బీర్, పెద్దఅబీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, నాయకులు ఏలూరు మాల్యాద్రినాయుడు, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ ఖాజామియా, నరసయ్య, షేక్ ఖాదర్‌బాషా, మదనయ్య, వెంకటేశ్వర్లు, తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పెన్షన్ పెంపుతో ప్రతిఇంటా వెలుగులు కనపడుతున్నాయని ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణం ముసునూరు 15వ వార్డులోని మర్రి చెట్టు గిరిజన సంఘం కాలనీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదును అందజేశారు. లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతుందన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో కొత్త పెన్షన్ కార్యక్రమానికి కన్వీనర్ చంద్ర మధుసూదనరావు, మాజీ కన్వీనర్ వెంకయ్య ఆయా గ్రామ నాయకులతో కలిసి ప్రభుత్వ సిబ్బందితో పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం పలు చోట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో ముజ్జే లక్ష్మినారాయణ, పాలకొల్లు బాస్కరెడ్డి, హజరత్ రెడ్డి, పేర్లం పాటి సుధాకర్ రెడ్డి, నాదెండ్ల రాజా, పుల్లయ్య, ప్రబాకర్ నాయుడు, నారాయణ రాజు, పందిటి శ్రీనివాసులు, కాలే రమేష్, మాలకొండా రెడ్డి, కొండలరావు, అరవ రవీంద్ర, లాబాన్, ఆరోను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : చదువుతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలం డేవిస్ పేట, కొత్తూరు గ్రామాలలో పెంక్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు పెంక్షన్ నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి యువనాయుకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు రావెళ్ళ వీరేంద్ర చౌదరి, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, మైనారిటీ నేత ఎస్‌కె ఇంతియాజ్, గుడి హరికుమార్ రెడ్డి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఈదురు చెన్నయ్య, బిజెపి నాయకులు కైలాసం శ్రీనివాసుల రెడ్డి, కొండూరు వెంకటరమణ రెడ్డి, గుండాల కృష్ణరెడ్డి, మధు, మునాగాల రంగారావు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సామాజిక భద్రత పింఛన్ల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ముందుగా సోమశిల శివాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం సోమశిల, అనంతసాగరం, గౌరవరం గ్రామాలలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయనవెంట మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మీనాయుడు, మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, తాళ్లూరి గిరినాయుడు, సోమశిల మాజీ ఎంపిటిసి యోగి పెంచలయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ సోమవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను మండలంలో పండుగ వాతావరణంలా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పల్లవోలు మర్రిపాడు డిసిపల్లి గ్రామాలలో పింఛన్ల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు అరికట్ల జనార్ధన్‌నాయుడు, శాఖమూరి నారాయణ, చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాస్ రెడ్డి, జనసేన నాయకులు నాగరాజు, ఆవుల పోలు ప్రసాద్‌యాదవ్, మాటపూరు చంద్రబాబు నాయుడు, జనసేన మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల, శ్రీనివాసులు నాయుడు, లక్ష్మయ్య నాయుడు, జిల్లా కో ఆపరేటివ్ మాజీ చైర్మన్ ధనుంజయరెడ్డి, బిజెపి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జులు మల్లికార్జున రెడ్డి, శ్రీధర్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివారెడ్డి, ఆర్‌డిఒ మధులత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని ఎస్‌సి కాలనీలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి ఎన్‌టిఆర్ భరోసా వితంతు వృద్ధాప్య వికలాంగుల పెన్షన్లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటగా మండల ఎస్‌సిసెల్ నాయకులు రాజా నర్సింహులు సురేష్‌కు మన స్వాగతం పలికి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, షేక్.మహబూబ్ బాషా, సంధాని, మండల తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ సంధాని, మండల బిసి నాయకులు బడబాగ్ని నరసింహారాజు, మండల తెలుగు యువత అధ్యక్షురాలు పావులూరి అక్కమ్మ, బిజెపి నాయకులు గన్నేపల్లి సర్పంచ్ వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు షేక్.ఖాన్‌సా, చింతనబోయిన శివకృష్ణ, హరీష్, నాగెళ్ళ రవి, సురేంద్ర, రవీంద్ర, ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎపిఎం ఖాజారంతుల్లా, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్, ఎంఇఒ తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. సోమవారం మండల పరిధిలోని గండిపాలెం, వెంగళరావునగర్, గుడినరవ, తిరుమలాపురం సచివాలయ పరిధిలోని గ్రామాలలో ఆయన పర్యటిస్తూ సిబ్బంది అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను తనిఖీ చేశారు. కార్యక్రమంలో సచివాలయాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి పంచాయతీ లోని వెంకన్న పాలెం గ్రామంలో పెరిగిన పెన్షన్లను ఉదయగిరి నియోజకవర్గ ఎస్.సి.సెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వర్ణ రమేష్, వంగళ్ళు శ్రీనివాసులు, రొడ్డ మహేష్, వంగళ్ళు శ్రీను, రొడ్డ అయ్యన్న, నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కలిగిరి : ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని కలిగిరి ఎంఆర్ఒ ఆఫీసు సెంటర్‌లో మండల సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్‌ను అందజేశారు. కార్యక్రమంలో మెట్టుకురి చిరంజీవి రెడ్డి, మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, నీలి ఓబయ్య, కొండపల్లి వెంకట రావు, బొల్లినేని రామారావు, వెంగప నాయుడు, కట్టా వెంకటేశ్వర్లు, పేరే చర్ల సుబ్బరావు, మాజీ మండల కన్వీనర్ చీమల తాతయ్య, కాకు మహేష్, లెక్కల రాంబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసులు యాదవ్, ఆవుల వాసు, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల వేళ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం దత్తత తీసుకున్న 24వ డివిజన్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల తో కోవూరు గ్రామ పంచాయతీ బూత్ 135లో సచివాలయం అధికారి జి.శ్రీనివాసులుతో కలిసి దొమ్మర పాలెం, సాయిబాబా మందిరం వీధిలో పెన్షన్లను ప్రజలకు అందజేశారు. బూత్ కన్వీనర్ నాటకరాణి వెంకట్, సెక్షన్ ఇన్‌ఛార్జులు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి రాజేష్, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి



కబ్జాకు గురైన భవనం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి నడిబొడ్డున, మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న దేవాదాయ శాఖకు చెందిన కలికి మల్లారెడ్డి సత్రాన్ని కుట్రపూరితంగా కూల్చివేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కాపు, బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖకు చెందిన ధర్మ సత్రం ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని కబ్జా లనుండి కాపాడాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఎఐఐఇఎ ఆవిర్భావ వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ ఆత్మకూరు బ్రాంచ్ యూనిట్ సోమవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో 74వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు ఎస్.ప్రవీణ జెండా ఆవిష్కరించారు. బ్రాంచ్ కార్యదర్శి శ్యాం ప్రభాకర్, సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్, సాదిక్ హుస్సేన్ మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ ఆఫీసర్ జాయింట్ సెక్రెటరీ టి రమేష్, సాయితేజ, రమాదేవి, గౌస్, అధికారులు నాగరాజు, సునీత, ఆఫీస్ సిబ్బంది, ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి : శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో 3వ తేదీ మెగా జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ బి.రవికుమార్ తెలిపారు. ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు నాలుగు బహుళ జాతి కంపెనీలు వస్తాయన్నారు. కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, అకడమిక్ ప్రిన్సిపల్ పి.వి.రావు, నాక్ ప్రిన్సిపాల్ ఎం.రవికాంత్ తెలియజేశారు. పూర్తి వివరాలకు :8008677784, 7093786269, 9059564799 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

అధికారులను సస్పెండ్ చేయాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి : కోవూరుపల్లి చెరువును అమ్మిన అధికారులను సస్పెండ్ చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో కోవూరుపల్లి చెరువును 4 ఎకరాల దాక ఆక్రమించుకొని, గోడలు నిర్మించుకొని లైటింగ్‌లు, రోడ్లు అన్ని వేశారని తెలిపారు. చెరువు సగం వరకు ఆక్రమణ ఉందన్నారు. చెరువుకు సంబంధించి 4 ఎకరాల దాకా ఆక్రమణ ఉందని, ఇరిగేషన్ అధికారులు తేల్చారని తెలిపారు. చెరువులు, ఇతర ప్రభుత్వభూములు ఆక్రమించుకోవడం కాకుండా కాలేజీ పక్కన ఉన్న సిజెఎఫ్ఎస్ భూములు ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం పెట్టి ఉన్నారని తెలిపారు. అన్ని రియల్ ఎస్టేట్ భూములపై విచారణ జరిపి ఆక్రమణదారులను తొలగించడమే కాకుండా పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, రూ.40లక్షలు రికవరీ చేస్తూ ప్రభుత్వానికి జమ చేయాలని బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో డి.బాబు, మోష, శ్రీనివాసులు, జరుగుమల్లి విజయరత్నం, అనేక మంది పాల్గొన్నారు.

సోమశిల జలాశయాన్ని కాపాడండి



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల జలశయాన్ని కాపాడాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మంత్రితో మాట్లాడుతూ గతంలో వచ్చిన భారీ వర్షాలు, వరదలకు సోమశిల జలాశయం కిందిభాగం అఫ్రాన్ పూర్తిగా దెబ్బతిన్నదని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా దెబ్బతిన్న జలాశయంను పట్టించుకోకుండా వదిలేశారన్నారు. జిల్లా రైతాంగానికి ఈ జలాశయం ప్రాణవాయువు లాంటిదని దెబ్బతిన్న జలాశయం పనులు పూర్తి చేయకుండా ఉంటే భవిష్యత్తులో వచ్చే వరదలకు జలాశయం మొత్తం దెబ్బతినే పరిస్థితులు ఉన్నాయన్నారు. సిఎంతో మాట్లాడి సోమశిలజలాశయం పనులు ప్రారంభించి జలశయాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, వేము పెంచలయ్య, ఉప్పలపాడు మస్తాన్, గాడి సుధాకర్, సంధాని, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంకు డిపో అధికారులు స్వాగతం

ప్రజాశక్తి-కావలి : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజా రవాణా శాఖధికారిగా (ఆర్‌టిసి రీజియన్, మేనేజర్) బాధ్యతలు చేపట్టడానికి విజయవాడ నుండి నెల్లూరు వెళుతున్న విజయరత్నంకు ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. నెల్లూరు వెళుతూ, ఆయన కొద్దిసేపు కావలిలో ఆగారు. డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామకృష్ణ, కార్గో సూపర్‌వైజర్ డి రవిప్రకాష్, కంట్రోలర్ పి.జనార్దన్‌రావు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
మండలంలోని విత్తన దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇన్‌ఛార్జ్) ఉదయగిరి పి చెన్నారెడ్డి సోమవారం తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా విత్తన షాపులలో ఉన్న నిల్వ స్టాక్ రిజిస్టరు, బిల్లుపుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో మర్రిపాడు వ్యవసాయ అధికారి రామ్మోహన్, ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి సిబ్బందికి దుస్తులు అందజేత

ప్రజాశక్తి-కావలి
డాక్టర్ కర్నాటి రోహిత్ తన తల్లి కర్నాటి అనురాధ జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం సోమవారం కావలి ఏరియా హాస్పిటల్లో పనిచేస్తున్న క్లాస్ 4, శానిటేషన్, సెక్యూరిటీ, ఆరోగ్య మిత్ర, ల్యాబ్ టెక్నిషియన్స్, ఒ.టి. టెక్నిషియన్స్, ఆరోగ్యశ్రీలో పనిచేస్తున్న 70మంది సిబ్బందికి దుస్తులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ఇతర డాక్టర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో కర్నాటి రోహిత్, అయన సతీమణి నాగభార్గవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'బులియన్, పాన్' అధ్యక్షులకు అభినందనలు

ప్రజాశక్తి-కావలి : పట్టణ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొగలపల్లి రాజా, కుదువ వ్యాపార సంఘం అధ్యక్షులుగా కోట రమేష్‌ను ఆయా సంఘాల సభ్యులు ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు ఆదివారం ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని కలిశారు. వారిని ఎంఎల్ఎ సత్కరించారు. వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.

పలుచోట్ల వైద్యులకు సత్కారాలు



ప్రజాశక్తి-కావలి : జాతీయ వైద్యుల, దినోత్సవం సందర్భంగా సోమవారం కావలి డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి.హెచ్.పి), రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్.ఎం.పి.) ఆధ్వర్యంలో ప్రజావైద్యులు, డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, డాక్టర్ నళిని పద్మ, డాక్టర్ కె.రోహిత్, నాగభార్గవి, డాక్టర్ కె.ఆనంద్‌లను కలుసుకొని దుస్సాలువాలు, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి, డాక్టర్స్ డే శుభాకాంక్షలు, శుభాభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కావలి డివిజన్ అధ్యక్షులు పి.వి.రమణయ్య, కార్యదర్శి షేక్ .జీలానిబాషా, ఆర్ఎంపి అధ్యక్షులు ఎంవిఎన్.మధుసూదన్ రావు, గౌరవ అధ్యక్షులు షేక్.బాషా, ఘంటశాల రామ చంద్రయ్య, రెడ్‌క్రాస్ రవిప్రకాష్, జె.వి.వి. హరినాథ్, సుబ్రహ్మణ్యం, పి.ఆర్.ఒ. ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ డాక్టర్స్ డే నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ నళినీపద్మ, డాక్టర్ ప్రమీల, డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ రమ్య, డాక్టర్ మాధురిలను ఘనంగా సన్మానించారు. కార్యదర్శి సాయిరాంసింగ్, ట్రెజరర్ వెంకయ్య, కమిటీ సభ్యులు రఘురామయ్య, దుర్గాచారి, ఆదిశేషులు, జమున, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - కావలి : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రముఖ వైద్యులు, రెడ్‌క్రాస్ భవన నిర్మాణ దాత డాక్టర్ చిల్లకూరు లక్ష్మీనరసారెడ్డిని రెడ్‌క్రాస్ రోటరీ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ 97 సంవత్సరాల వయస్సులో ఇప్పటికి డాక్టర్ సి.ఎల్.ఎన్.రెడ్డి పేద ప్రజలకు అందుబాటులో ఉండి, వైద్యసేవలు అందించడమే కాక, కావలి రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్‌లకు అండగా ఉంటున్నారన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు హరినారాపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, రోటరీ ప్రముఖులు వెంకట సుబ్బయ్య, గోపిక్రిష్ణ, బిఎస్ ప్రసాద్, ఐ.రాజశేఖర్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కోవూరు : కరోనా సమయంలో వైద్యులు చూపిన చొరవ, తెగువ వెలకట్ట లేనివని. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రోగుల ప్రాణాలను రక్షించడంలో వారు చూపిన త్యాగనిరతి చెప్పలేనిదని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ నరసింహమూర్తి తెలిపారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ ప్రాథమిక కార్యక్రమాల్లో పనిచేస్తున్న 13 మంది వైద్యులను శాలువా, పూలమాల మెమెంటోతో. సత్కరించి సన్మానం చేశారు. తొలుత డాక్టర్ బిపిన్ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ పి.హితేష్ కుమార్, పి.మారుతి, వేముల నిఖిల్ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-వరికుంటపాడు
మండలంలోని కాకొల్లువారిపల్లి గ్రామంలో శ్రీ అంకాల పరమేశ్వరి దేవత జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం రెండవ రోజు ఎడ్ల బండలాగు పోటీలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలలో మూడు జతల ఎద్దులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొదటి బహుమతిగా కడప జిల్లా మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సూరారెడ్డి ఎద్దులు 2028.5 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. వీరికి మాజీ మంత్రి మాదాల జానకిరాములు, యర్రా పెద్ద శివరామయ్య జ్ఞాపకార్థంగా యర్రా చిన్న బ్రహ్మయ్య వారి కుటుంబ సభ్యులు రూ.30వేల నగదు బహుమతిని అందజేశారు. అదేవిధంగా పామిరెడ్డి వెంకటరామిరెడ్డి గోసురాయిపల్లి గ్రామం వల్లూరు మండలం, కడప జిల్లాకు చెందిన ఎద్దులు 2004 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలిచాయి. వీరికి గొడుగులూరి పెద్ద లక్ష్మయ్య, గొడుగులూరి నరసింహనాయుడు జ్ఞాపకార్థంగా గొడుగులూరి కొండమ్మ, కుమారుడు చిరంజీవి రూ.20వేల నగదును అందజేశారు. మూల శివప్రసాద్ రెడ్డి వెంకటేశ్వర శర్మ పెద్దచ్చి పాడు గ్రామం చాపాడు మండలం కడప జిల్లాకు చెందిన ఎద్దులు 1974.4 అడుగులు లాగి మూడవ స్థానంలో నిలిచాయి. బత్తుల బత్తుల పెద్ద తిమ్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు బత్తుల ప్రవీణ్ హైమ దంపతులు రూ.15వేల నగదును అందజేశారు. ఈ పోటీలకు దాతగా నిలిచిన దాతలు అందరిని కమిటీ సభ్యులు అభినందించారు.